# తపస్వి - క్రీడా

తెలుగు దినపత్రిక

శనివారం | 27 జూన్ 2026 | www.tmedia.net.in | సంపుటి: 11 | సంచిక: 148 | వెల: ₹ 5.00


## నాకౌట్‌లో ఈక్వెడార్..
## దేశమంతా సెలవు ప్రకటించిన అధ్యక్షుడు..!

ఫిఫా వరల్డ్‌కప్‌లో లీగ్ దశ దాటడమే గగనం. అలాంటి నాలుగుసార్లు ఛాంపియన్‌ను ఓడించి నాకౌట్‌కు దూసుకెళ్తే ఆ కిక్కే వేరబ్బా. ఇప్పుడు ఈక్వెడార్ జట్టు.. ఆ దేశ ప్రజలు అదే కిక్కులో మునిగితేలుతున్నారు.

జర్మనీకి షాకిచ్చిన ఈక్వెడార్ నాకౌట్ బెర్తు పట్టేయడం ఆ దేశాన్ని సంబురాల్లో ముంచెత్తింది. తమ జట్టు అద్భుతం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన అధ్యక్షుడు డానియెల్ నొబోవా అజిన్ శుక్రవారం దేశమంతా సెలవు దినం ప్రకటించారు. ఆటగాళ్లు, కోచ్‌ను అభినందించిన ఆయన.. తమ జట్టు విజయాన్ని అభిమానులు సెలబ్రేట్ చేసుకోడానికి వీలుగా హాలీ డే డిక్లేర్ చేశారు.



విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి దేశమంతా సెలవు : అధ్యక్షుడు నొబోవా

## భారత్-ఐర్లాండ్ తొలి టీ20కి వర్షం ముప్పు..
### వైభవ్ అరంగేట్రానికి బ్రేక్ పడుతుందా?

టీమిండియా ఐర్లాండ్ పర్యటనపై క్రికెట్ అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగు పెట్టనున్న సందర్భంగా ఈ సిరీస్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. అయితే తొలి టీ20 మ్యాచ్‌కు వర్షం రూపంలో పెద్ద ముప్పు పొంచి ఉండటం అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది.




ఇవాళ బెల్ఫాస్ట్ వేదికగా తొలి టీ20

## జర్మనీపై స్టన్నింగ్ విక్టరీ..
## నాకౌట్‌లోకి ఈక్వెడార్

ఫిఫా వరల్డ్‌కప్‌లో భాగంగా న్యూజెర్సీలో జర్మనీతో జరిగిన మ్యాచ్‌లో 2-1 గోల్స్ తేడాతో ఈక్వెడార్ స్టన్నింగ్ విక్టరీ కొట్టింది. జర్మనీ ప్లేయర్ సేన్ రెండో నిమిషంలో గోల్ చేయగా.. నీల్సన్ అంగులో 9వ నిమిషంలో సమం చేశారు. 77వ నిమిషంలో గొంజాలెజ్ ప్లాటా గోల్ చేసి ఈక్వెడార్‌కు విజయం అందించాడు. మూడో స్థానంలో ఉన్న బెస్ట్ 8లో ఈక్వెడార్ నిలిచి నాకౌట్‌కు అర్హత సాధించింది.

జర్మనీ **1 - 2** ఈక్వెడార్



## 'దీవాన'పై ప్రశంసలు.. ప్రేక్షకులకు 'బై 1 గెట్ 1' ఆఫర్ ప్రకటించిన హీరో శ్రీవిష్ణు!

'దీవాన' సినిమా సక్సెస్ సందర్భంగా హీరో శ్రీవిష్ణు ప్రేక్షకులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. రేపు (శనివారం) ఈ సినిమా ప్రదర్శించబోయే ప్రతి థియేటర్‌లోనూ, మొదటి 25 టిక్కెట్లకు ఒకటి కొంటే మరోకటి ఉచితం; ఆఫర్‌ను ప్రకటించారు.



BAH 1 GET 1 FREE — రేపు (శనివారం) మాత్రమే


## 'వారణాసి' మూవీ బిగ్ అప్‌డేట్

సినిమా చిత్రీకరణలో భారీ సీక్వెన్స్ సీన్స్, మేజర్ పార్ట్ సన్నివేశాలు కంప్లీట్ అయ్యాయి. చిన్న చిన్న సన్నివేశాలు మాత్రమే మిగిలి ఉన్నాయని మేకర్స్ తెలిపారు. షూటింగ్ ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో పూర్తి కానున్నట్టు అధికారికంగా ప్రకటించారు.




## 'బాహుబలి 3' కన్ఫర్మ్- ప్రభాస్ బిగ్ అనౌన్స్‌మెంట్

నెట్‌ఫ్లిక్స్‌లో 'బాహుబలి ది టార్డ్ బేరర్' స్ట్రీమింగ్‌కు. ముందు రిలీజ్ చేసిన వీడియోలో ప్రభాస్, రానా, అనుష్క కలిసి బాహుబలి 3 ఉంటుందని అధికారికంగా ప్రకటించారు. 'ప్రపంచం ఈ ప్రకటనకు సిద్ధంగా లేదు. మీ అందరికోసం బాహుబలి మూడో భాగం రానుంది' అంటూ ప్రభాస్ చెప్పారు.




### వాతావరణం

తేలికపాటి వర్షాలు ఉండే అవకాశం

గరిష్టం 33°C

కనిష్టం 24°C

### ఈరోజు ముఖ్యాంశాలు

- ఫిఫా వరల్డ్‌కప్‌లో సంచలన విజయం – ఈక్వెడార్
- భారత్-ఐర్లాండ్ తొలి టీ20కు వర్షం ముప్పు.
- 'దీవాన' బై 1 గెట్ 1 ఆఫర్
- 'వారణాసి' షూటింగ్ అప్‌డేట్
- 'బాహుబలి 3' అనౌన్స్ చేసిన ప్రభాస్

### ఇవాళ పంచాంగం

| | |
|---|---|
| తిథి | : కృష్ణ పక్ష త్రయోదశి |
| నక్షత్రం | : శ్రవణం |
| యోగం | : శోభన |
| కరణం | : బవ |
| రాహుకాలం | : 9.00 - 10.30 AM |
| యమగండం | : 1.30 - 3.00 PM |
| దుర్ముహూర్తం | : 6.00 - 7.30 AM |

తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

www.tmedia.net.in